నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఫిబ్రవరి 09, 2024 | www.navatelangana.com

పెంచిన వేతనం ..
కార్మికులందరికీ వర్తింపజేయాలి : వెంకటేష్



జడ్చర్ల : మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనం 1000/ రూపాయలు అన్ని కేటగిరి కార్మికులకు వర్తింప చేయాలి.ఆకుల వెంకటేష్ జిల్లా అధ్యక్షులు ఈరోజు జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం, యూనియన్ కార్యక్రమంలో భాగంగా మేనేజర్ ఏ. నరేష్ కుమార్ గారికి వినతిపత్రం ఇస్తున్న సందర్భంలో మున్సిపల్ కార్మికులకు శానిటేషన్ విభాగం పెంచిన1000/ రూపాయలు వేతనాన్ని స్వాగతిస్తున్నామని,,(మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ (ఈఎన్‌జీజీ మెమో నెంబర్ 6603 (1)2023-3 తేది ..02-02-2024) ఈ మెమో ద్వారా ఇచ్చారని, అలాగే వివిధ కేటగిరీల వారీగా మున్సిపల్టిలలో పనిచేస్తున్న వాటర్ మెన్, ఎలక్ట్రిషన్ లు, బిల్ కలెక్టర్లు కంప్యూటర్ ఆపరేటర్లుకు , కూడా ఈ 1000/ రూపాయల వేతనం అమలు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 1000/రూపాయల వేతనం 01/05 / 2023 రోజున కూడా ఒక జీవో ఇచ్చి కేవలం శానిటేషన్ విభాగం కార్మికులు మాత్రమే పెంచిందని అప్పుడు కేటగిరీల వారీగా అమలు చేయలేదని, ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా పై మెమో ద్వారా వేతనం పెంచిందని, వివిధ కేటగిరీల వారిగా పెంచ కుండా అన్యాయం చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి,ఆర్గనైజింగ్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు,విజయ్ కుమార్ కృష్ణ, వెంకటయ్య, యాదయ్య, చంద్రమౌళి, ఏలిఆజార్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

'మీటరుపై ఇలా రాసి పెట్టండి '

నవతెలంగాణ - బాలానగర్



ప్రభుత్వం 200 యూనిట్ల కంటే ఎక్కువ వస్తే బిల్లు చెల్లించాలి అని ఆదేశాలు జారీ చేయడంతో విద్యుత్ అధికారులు తమ విద్యుత్ మీటర్ల వద్ద ఆధార్ కార్డు నెంబర్ .తెల్ల రేషన్ కార్డు నెంబర్ .ఫోన్ నెంబర్ రాసి పెడితే మీటర్ రీడింగ్ తీసుకుని విద్యుత్ సిబ్బంది తమ నెంబర్లను ఆన్లైన్లో ఎంట్రీ చేస్తారని దండోరా ద్వారా సాటింపు చేస్తున్నారు. వినియోగదారులు ఈ సూచనలు పాటిస్తూ ప్రతి ఇంటి మీటర్ వద్ద ఇలా రాసి పెట్టాలని 200 యూనిట్లు దాటితే బిల్లు చెల్లించాల్సి వస్తుందని లేనిపక్షంలో బిల్లు కట్టాల్సిన అవసరం లేదని దండోరాలు వేయిస్తున్నారు. గ్రామాలలో.ఇంటి మీటర్ వద్ద ఇలా రాసి పెట్టండి.

విద్యాభివృద్ధికి ప్రాధాన్యత

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి



నవతెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వ పాఠశాల బలోపేతంతో పాటు విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో నూతన బోరు మోటర్‌ను మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాల నుంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక కాంగ్రెస్ నాయకులకు ఉపాధ్యాయులు తెలపడంతో విద్యార్థుల నీటి సమస్యను కాంగ్రెస్ మండల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి నూతన బోరు వేయించినట్లు తెలిపారు. పాఠశాలలో తాగునీటి సమస్య తీర్చినందుకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, స్థానిక నాయకులు వెంకటయ్య, మేడిపల్లి బాల్ రెడ్డి, ఉస్మాన్, శంకర్, పర్వతాలు, జాంగిర్ కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

16న సమ్మెను విజయవంతం చేయాలి



నవతెలంగాణ - మహమ్మదాబాద్

కేంద్ర ప్రభుత్వ కార్మిక,కర్షక వివిధ ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికుల చట్టాలను వ్యతిరేక చట్టాలు అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు జి నర్సింలు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఏం కురుమయ్యలు అన్నారు.గురువారం మండలంలో జూలపల్లి గ్రామంలో దేశంలో రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సంయుక్త కిషన్ మోర్చా ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా బంద్‌ను విజయవంతం చేయాలని గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ దగ్గర నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కార్మికులకు దినసరి వేతనం రోజుకు రూ.200 చెల్లిస్తూ శ్రమదోపిడికి గురి చేస్తుందని కనీసం రూ. 600 చెల్లించాలని పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికులతో వ్యక్తి చాకిరీ చేయించుకోవడం సరైంది కాదన్నారు. ఫిబ్రవరి 16 న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొనాలి అన్నారు.కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజు, కేశవులు,జోగునరసింహులు, లక్ష్మయ్య,అంజిలయ్య,శివ, రాజు పాల్గొన్నారు.

ఇంటింటికీ కేంద్ర పథకాలను తీసుకెళ్లండి

నవతెలంగాణ - మిడ్జిల్

ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి అన్నారు గురువారం మండలంలోని దోనూరు గ్రామంలో గావ్ ఛలో పల్లెకు పోదాం అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పల్లె తిరుపతి గారు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, పేదల అభివృద్ధి, రైతుల సాధికారత బిజెపి తోనే సాధ్యమని, కాబట్టి మరోసారి మోడీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలని వారు అన్నారు.మోడీ ప్రభుత్వం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, వందే భారత్ రైళ్లు ఇలా తెలంగాణా లో అనేక అభివృద్ధి పనులు చేసారని అన్నారు.మరో సారి అవకాశం ఇస్తే రాబోయే ఐదేళ్లలో వెయ్యి సంవత్సరాలకు గుర్తుండిపోయే పాలనను అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు విష్ణు భాయ్, దోనూర్ గ్రామ బూత్ అధ్యక్షులు శివకుమార్, మల్లేష్, బూత్ కమిటీ సభ్యులు రాఘవేందర్ ,శివప్రసాద్, నాగరాజు, మల్లేష్ ,శ్రీనివాస్, శ్రీకాంత్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

మన్నె జీవన్‌రెడ్డి చేరికతో కాంగ్రెస్‌లో జోష్

- కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ఇమ్రాన్



మహబూబ్ నగర్ : ప్రముఖ పారిశ్రామిక వేత్త, టీటీడీ బోర్డు మాజీ మెంబర్ మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీలో జోష్ పెరిగిందని కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ఇమ్రాన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మన్నె జీవన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఆయనతోపాటు నేను కూడా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. మొద టి నుంచి మా కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ప్రత్యేక అనుబంధం ఉందని, కాంగ్రెస్ లో చేరడం నాకు సొంత ఇంటికి వచ్చినట్లయిం ద న్నారు. మన్నె జీవన్ రెడ్డి సలహాలు, సూచనలు మేరకు జిల్లాలో పార్టీ పటిష్టత కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా..

వీపనగండ్ల : పదవ తరగతి వార్షిక పరీక్షలో 100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా మండల కేంద్రం తోపాటు గ్రామాలలోని 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రక్క ప్రణాళికతో ముందుకువెళ్తున్నారు. ఆయా పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తూ రెగ్యులర్ గా ఒక సబ్జెక్టు ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం ప్రత్యేక సబ్జెక్టుల వారీగా క్లాసులు బోధించడం జరుగుతుంది. వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. ఈ సారి కూడా మంచి ప్రతిభ కనబడచాలని ఉద్దేశంతో ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తున్నారు. వీపనగండ్ల మండలంలో గత సంవత్సరం పదవ తరగతి 187 మంది విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈ సంవత్సరం జెడ్.పీ.హెచ్.ఎస్ వీపనగండ్ల బాలుర పాఠశాల ఉన్నత పాఠశాలలో 29





బాలికల ఉన్నత పాఠశాలలో 5, జడ్పిహెచ్ఎస్ గోవర్ధనగిరి 15, జెడ్పీహెచ్ఎస్ కల్వరాల ఇంగ్లీష్ మీడియంలో 19, తెలుగు మీడియంలో 11, జెడ్.పీ.హెచ్.ఎస్ సంగి నేనిపల్లి 15 జడ్పీహెచ్ఎస్ తూముకుంట 20, బొల్లారం 18 వీపనగండ్ల కస్తూర్బా గాంధీ పాఠశాల 43, మండల మొత్తంగా 175 మంది పదవ తరగతి చదువుతున్నారు. పేద విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు అందులో భాగంగా ఉదయం 8 గంటల నుంచి 9:30 వరకు, సాయంత్రం 4 .30 నుంచి 5:30 వరకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. దీంతో పరీక్షలు అంటే భయం తగ్గి చదువుపై ఆసక్తి కలుగుతుందని విద్యార్థులు పేర్కొంటున్నారు.

సందేహాలపై నివృత్తి ..



గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను రివిజన్ చేస్తున్నారు. ఉపాధ్యాయులు రోజువారి సబ్జెక్టులో టీచర్లు నివృత్తి చేస్తూ మంచిగా చదవాలని ప్రోత్సహిస్తున్నారు.

- ఐశ్వర్య, పదవ తరగతి

శ్రద్ధ తీసుకుంటున్నాం..



రోజు ఉదయం సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం.

- శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు, బొల్లారం

ఉత్తమ ఫలితాల కోసం..



పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు అంటే భయం లేకుండా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపుతూ ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

- లక్ష్మణ్ నాయక్, ఎం ఈ ఓ

ఆటో కార్మికులకు అండగా ఉంటామనడం విడ్డూరం

- ఆటో కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్
- ఐఎన్టియూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఆటో కార్మికులకు అండగా ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు చెప్పడం విడ్డూరంగా ఉందని ఐఎన్ టీ యూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం అయిన విలేక రులతో మాట్లాడారు. ఆటో కార్మికుల సంక్షేమాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రోడ్డు సేఫ్టీ యాక్ట్ కింద ఆటో ఫిట్నెస్, లైసెన్స్ రోజుకి 50 రూపాయలు పెనాల్టీ వేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు 45 మంది ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు కేసీఆర్ ప్రభుత్వం ఎక్కడ ఉందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో 2నెలల్లో 15 కోట్ల మంది మహిళలు ఉచితంగా తిరుగుతుంటే ఓర్వలేని మాజీ మంత్రి హరీష్ రావు ఇష్టానుసారంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఆటో డ్రైవర్లకు అండగా ఉంటామని మొసలి కన్నీరు కారుస్తున్న హరీష్ రావు కరోనా లాక్ డౌన్ సమయంలో ఎంతో ఆర్థికంగా ఇబ్బందులు పడిన ఆటో డ్రైవర్లను ఎందుకు ఆదుకోలేదని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సంక్షేమం కోసం త్వరలోనే రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కానుందని అన్నారు. ఈ సంక్షేమ బోర్డుతో ఆటో కార్మికులకు ఎన్నో సౌకర్యాలు లభించనున్నాయని అన్నారు. నాయకులు టౌన్ ప్రెసిడెంట్ ఎండి బాబు మియా , మహేష్ కుమార్ , గోపాల్ పాల్గొన్నారు.

చిన్న కిష్టారెడ్డి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



పెద్దకొత్తపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులు అమరజీవి కొత్త చిన్న కృష్టారెడ్డి అని, రైతు సాయిధ పోరాట వీరులు అమరజీవి కొత్త చిన్న కృష్టారెడ్డి అని ఆయన అడుగుజాడల్లో నడిచి నేటి తరానికి మార్గదర్శకం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నక్కలపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వీరుడు అమరజీవి కొత్త చిన్న కృష్టారెడ్డి స్తూపావిష్కరణను జాతీయ సీపీఐ పార్టీ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నక్కలపల్లి గ్రామంలో గ్రామ పురవీధుల్లో ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించి బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ పక్షా నాయకులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం తెలంగాణ పల్లెల్లో జరిగినటువంటి అరాచకాలు అణిచివేత ఎట్టి చాకిరి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిర్వహించబడిన అతిపెద్ద పోరాటమని అన్నారు. నాడు కమ్యూనిస్టులు చేసిన మహత్తర పోరాటమని పోరాటంలో పాల్గొన్న అమరజీవి కొత్త చిన్న కృష్టారెడ్డి ఒకరని అన్నారు. ఆ పోరాటంలో ప్రత్యక్షంగా అక్రమ కేసులు ఎదుర్కొని రజాకారు సర్కారు మిలిటరీతో చిత్రహింసలకు ఎదురీడి ,పుట్టిన గడ్డకు ద్రోహం చేయకుండా అనేక చిత్రహింసలను భరించాడని కొత్త చిన్నకిష్టారెడ్డి లాంటి నాయకుడు ఈ గ్రామంలో జన్మించడం మీ అందరి అదృష్టమని అన్నారు. ఆయనపై అక్రమ కేసులు బనాయించి బతికిన వ్యక్తిని చంపేశారని, అందుకు ఆ వ్యక్తి భార్యను నగరాలు చేసి బతికున్న వ్యక్తి కర్మ దినాలన్నీ నిర్వహించిన ఆనాటి పెత్తందారుల ఉన్మాద వైఖరికి తిప్పి కొట్టుతూ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఏ వ్యక్తినైతే చనిపోయాడని చిన్నకిష్టారెడ్డి వారితో పాటు ఉన్న అనుచరులు అందర్నీ జైల్లో పెట్టారని, వారు ఎక్కడో గుంటూరు జిల్లాలో ఉంటే వారిని వెతికి పట్టుకొని కోట్లు హాజరుపరిచి నిజాన్ని బట్టబయలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాంటి నాయకుడి ఆశయాలు, అవలం బించిన విధానాలను నేటి యువత పాటించాలని అవి ఎంతో ఉన్నతమైనవని అన్నారు. ఈ సంద ర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ నకలపల్లి గ్రామం చుట్టుపక్క గ్రామాలకు ఎంతో ఉద్యమ స్ఫూర్తి ఇచ్చిన గ్రామమని ఇక్కడి నుంచి అనేకమంది రాష్ట్ర స్థాయి నాయకులు తయారయ్యారని, చిన్న కృష్టారెడ్డి చేసిన సేవలు తెలంగాణ ప్రాంతం కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఎన్నటికీ మరువలేదని అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి ఎస్ఎండి ఫయాజ్ మాట్లా డుతూ కొత్త చిన్న కృష్టారెడ్డి రెడ్డి స్ఫూర్తి దాయకమైన జీవితాన్ని కన్నారా చూసిన ఈ ప్రాంత ప్రజలు వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రగతిశీల ఉద్యమాల వైపు సమాజ శ్రేయస్సు వైపు అడుగులు వేయా లని, నేటి తరపు బూర్జువ రాజకీయ పార్టీల మాదిరిగా కాకుండా 99 సంవత్సరాలపాటు భారత దేశంలో ఒక్కరోజు కూడా అధికారంలో లేకున్నా ఓట్లు సీట్లు మాకు ముఖ్యం కాదు ప్రజల సమస్యల విముక్తి మా లక్ష్యం అంటూ ముందుకు సాగుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అన్నారు. అలాంటి పార్టీని ఈ గ్రామంలో ఈ ప్రాంతంలో బలోపేతం చేసి స్వార్థ రాజకీయాలకు తావు లే కుండా యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు నిచ్చారు. చిన్న కృష్టారెడ్డి ఉద్యమ సహచరులు సీపీఐ సీనియర్ నాయకులు జి హుస్సేనయ్య మా ట్లాడుతూ ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమర వేసుకొని వేదికపై కన్నీరు పెట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాస్ , సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టీ నరసింహ, విజయుడు ఈ చంద్రమౌళి , ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నక్కలపల్లి గ్రామ వాసి మొట్టే నరసింహ, జిల్లా నాయకులు మద్దిలేటి, ప్రజానా ట్యమండలి జిల్లా అధ్యక్షులు తుపాకుల వెంకటేష్ , గోపాల్ , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బి శ్రీనివాస్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి , ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శివ , ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు మల్లయ్య , కామ్రేడ్ కొత్త చిన్న కృష్టారెడ్డి కుటుంబ సభ్యులు కరుణాకర్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , మురళీధర్ రెడ్డి, వెంకటయ్య , కురుమయ్య , సీపీఐ శాఖ కార్యదర్శి అంజనేయులు పాల్గొన్నారు.

హెచ్ పి హెచ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెల్దండ వాసి..

వెల్దండ : లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెల్దండ మండలం కల్యాణ వాగు తండాకు చెందిన బానవత్ శంకర్ నాయక్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాణావట్ శంకర్ నాయక్ ఎన్నుకున్నారు. గిరిజనుల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండి జాతి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా శంకర్ నాయక్ తెలిపారు.

చేపల వేటకు వెళ్లి.. వ్యక్తి మృతి

హన్వాడ : చేపల వేటకు వెళ్లి.. చెక్ డ్యామ్ లో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో వేపూరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్నం రేపూరు గ్రామానికి చెందిన షేక్పల్లి సత్తయ్య (40)గ్రామ శివారులో ఉన్న చెక్ డాం లో చేపలు పట్టాడు. మళ్లీ సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో బట్టలు బయట వదిలి చేపల కోసం దిగాడు. అయితే పక్కనే ఉన్న మరో వ్యక్తి మునిగిపోయిన విషయాన్ని చుట్టుపక్కల వారికి చెప్పడంతో వారు అక్కడికి వచ్చి వెతికారు శబ్దంలోతు ఉందని ఎవరు దిగలేదు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే అతను మద్యం సేవించేవాడని మద్యం మత్తులో పడి మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఖండించండి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయప్రతినిధి

కేరళ ప్రభుత్వం పట్ల బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష పూరిత విధానాలకు వ్యతిరేకంగా . రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మహబూబ్ నగర్ లోని మోతీనగర్ చౌరస్తా దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని,ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. దేశానికే పరిపాలనలో ఆదర్శంగా ఉన్న కేరళ ప్రభుత్వంపై బీజేపీ మోడీ ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ ద్వారా ప్రభుత్వ వ్యవహారాల్లో మితిమీరిన రాజకీయ జోక్యం, వివక్ష చూపిస్తుందని, అమన్నరు దిన్ని నిరసనగా తమిల్ నాడు కేరళ కర్ణాటక ఢిల్లీ ముఖ్యమంత్రులు ధర్నాలు చేస్తున్నారని అన్నారు. కోవిడ్ విపత్తు వచ్చినప్పటికీ సమర్థంగా ఎదుర్కొన్న కేరళ ప్రభుత్వానికి రాష్ట్రానికి చేయాల్సిన సహాయ సహకారాలు అందించకుండా మొండి చేయి చూపిందని, అభివృద్ధిని అడ్డుకుంటుందని అన్నారు. కేరళ ప్రభుత్వం ఆదాయం ఉత్పత్తి విషయాలలో గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించి ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు, బీజేపీ ఇతర ప్రభుత్వాల పట్ల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మొండి వైఖరి ని దేశంలోని ప్రజాస్వామ్య వాదులు అందరూ వ్యతిరేకించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ నాయకులు కృష్ణయ్య వెంకట్రా ములు కేశవులు మసయ్య నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన.. జెడ్పీ చైర్ పర్సన్ సరిత



ధరూర్ : నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. అనంతరం గద్వాల ప్రాంత సాగునీటి అవసరాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది ప్రస్తుతం నడిగడ్డ ప్రాంతంలో వ్యవసాయ రైతులు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలని మంత్రిని కోరారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా అశ్విని, కలెక్టర్ గా విజయ్, ఎమ్మెల్యేగా భార్గవి, ప్రధానోపాధ్యాయులుగా రామలింగమ్మ, డీఈవో గా అలేఖ్య, తహసీల్దార్ గా మహేశ్వరి ,అలివేలు, సాగర్ అనిల్, సుజాత, అశ్విని స్వప్న, స్వాతి,పవిత్ర, పావని, సవిత ,భవాని, యశోద,నరేష్,వెంకటేష్ శివకుమార్ జ్యోతి, చైతన్య ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు .



కౌన్సిలర్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



కొత్తకోట మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ కొండరెడ్డి పుట్టినరోజు సందర్భం గా కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్ నివాసంలో గురువారం నాడు మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ మున్సిపల్ కౌన్సిలర్లు మహేశ్వరి రాములు హెూటల్ రాములు యాదవ్ కాజా మైనుద్దీన్ సంధ్య చింతలపల్లి రవీందర్ రెడ్డి చీరల నాగన్న సాగర్ లు ఆయన 41వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయనతో కేక్ కట్ చేపించి ఆయనను శాలువతో సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాలలో బెల్ట్ షాపులకు అనుమతి లేదు : ఎక్సైజ్ సీఐ

నవ తెలంగాణ - ఆత్మకూరు



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బెల్టు షాపులకు అనుమతి లేదని ఎక్సైజ్ సిఐ బాలరాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ మద్యం చట్ట ప్రకారం బెల్టు షాపులకు అనుమతి లేదని, అదేవిధంగా మద్యం షాపు వారు బెల్టు షాపులకు అమ్మే ఉద్దేశంతో మద్యం బెల్ట్ షాపులు తీసుకుపోయే వారికి అమ్మినట్లయితే ఎక్సైజ్ శాఖ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాబట్టి వైన్ షాపు వారు ఎవరు బెల్టు షాపులకు మద్యం విక్రయించరాదని ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో బెల్ట్ షాపులకు అనుమతి లేదు కావున మద్యం విక్రయించ రాదని, విక్రయిస్తే తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



ప్రజాపాలనలో ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ - పెబ్బేరు

సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారులను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. అందులో భాగంగా మండలంలోని తిప్పాయిపల్లి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఆర్‌డబ్ల్యూఎస్ దేవన్న, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌రెడ్డిని మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు టి.వీరస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరస్వామి నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక నెరవేస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో కుమ్మరి చిన్న వెంకటన్న, ముష్టి గాలేన్న, కుమ్మరి శ్రీనివాలు, ఉప్పరి రాజు, ఎత్తం బాలస్వామి, సంధ్య సాయన్న, కురుమూర్తి, ఎనుముల కురుమన్న, సాయన్న, ఏదుల భగవంతు, ఉప్పరి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును వేయించండి

- కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని రామన్ పాడ్ గ్రామం నుండి ఆత్మకూర్ వైపుకు వెళ్లే ప్రధాన దారి అస్తవ్యస్తంగా ఉందని,ప్రజల శ్రేయస్సు కోసం రోడ్డును వేయించాలని గురువారం మాజీ సర్పంచ్ కురుమూర్తి ఆ గ్రామస్తులతో కలిసి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతపత్రం అందించారు. రామన్ పాడ్ ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చిన రాష్ట్ర ఫిషరీస్ డిపార్ట్మెంట్ కమిషనర్ గోపి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రోడ్డు లేకపోవడంతో పలు ఇబ్బందులపై వివరించారు. అధికారులతో చర్చించి కృషి చేస్తానని కలెక్టర్ వివరించినట్లు రామన్ పాడ్ వాసులు తెలియజేశారు.

పథకాలపై పరిశీలన ప్రారంభం



నవతెలంగాణ - ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకంలో ఇదివరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి 13 గ్రామాల నుండి 6549 దరఖాస్తులు స్వీకరించారు. వీటిల్లో గురువారం ప్రభుత్వం సూచించిన ప్రకారం గ్యాస్ సిలిండర్ సబ్సిడీ నిమిత్తం, దరఖాసుదారుల గ్యాస్ కనెక్షన్ వివరాలను పరిశీలించడం ప్రారంభమైంది. గురువారం గుంటీపల్లి గ్రామంలోని పరిశీలన దరఖాస్తు ధరల ఇంటింటి సర్వే ప్రారంభమైంది. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సుచరిత, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైని కలిసిన నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శేఖర్ రెడ్డిని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని దుప్పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, వనపర్తి జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దీన్ ఆధ్వర్యంలో ఎస్సైని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల పరిస్థితులపై వివరించారు. కార్యక్రమంలో మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చెట్ల సాయిలు, దుప్పల్లి గ్రామ అధ్యక్షులు చింతకుంట శేఖర్,నాయకులు మైబు రెడ్డి, మనోహర్, వెంకటేష్, గ్రామ యుకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య అధ్యక్షుడిని సన్మానించిన మాజీ మంత్రి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

నూతనంగా ఎన్నికైన వనపర్తి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన నివాసంలో అధ్యక్షునిగా ఎన్నికైన పాలైంది సుమన్ శెట్టిని సన్మానించారు సంఘ సభ్యులను శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్‌ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రాలపై కేంద్రం వివక్షతను వీడాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి



రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్షతను వీడాలని సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు హెచ్చరించారు. గురువారం వనపర్తి అంబేద్కర్ చౌక్‌లో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వ వివక్షను నిరసిస్తూ కేరళ సీపీఐ(ఎం) ప్రభుత్వం ముఖ్యమంత్రి విజయన్ ఢిల్లీలో ధర్నా చేస్తున్నారన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మద్దతుగా వెళ్తున్నారు. దీనికి మద్దతుగా కేంద్ర ప్రభుత్వ వివక్షను వ్యతిరేకిస్తూ నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ కేరళ కోసం ప్రయత్నిస్తుంటే కేంద్రం అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తుందన్నారు. పన్ను ఆదాయం ఉత్పత్తి విషయాలను రాష్ట్ర మంచి ఫలితాలు సాధిస్తుంటే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడిందన్నారు. ఈ సంక్షోభం కేరళ ప్రభుత్వం చేతులు కట్టేసిందన్నారు. తప్పుడు విధానాలను వ్యతిరేకించి ప్రజల పక్షాన ఉండాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షం రాష్ట్రంపై దాడి చేస్తుందన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం కేరళ తన రాబడిలో మూడు శాతం వరకు 2021-22 నుండి కేంద్రం కేరళ రుణ పరిమితిని తగ్గించిందన్నారు. ఫలితంగా 2023 24లో 6కోట్లు తగ్గిపోయాయన్నారు. స్వతంత్ర సమస్త నిర్దిష్ట మౌలిక సదుపాయాల కోసం తీసుకున్న 6వేల కోట్లు తీసుకుంటే వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వ రుణ పరిమితి పరిధిలోకి తెచ్చి రుణాన్ని కుదించిందన్నారు. పన్ను వనరుల్లో రాష్ట్రానికి రావలసిన వాటా కేంద్రం తగ్గించిందన్నారు. ప్రతి బిల్లుకు గవర్నర్ ఆటంకపరుస్తున్నదన్నారు. బీజేపీ నాయకురాలుగా నాయకులు వివరిస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం కేరళపై వివక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. కేరళలో ఉపాధి కూలీలకు రోజు కూలి 764 రూపాయలు కాగా నిర్మాణ రంగంలో 852 ఇస్తుందన్నారు. అందరికీ సామాజిక భద్రత ఉంది వ్యవసాయ కార్మికులకు ఇతర పేదలకు పెన్షన్ ఇస్తుందన్నారు. ఉపాధి కూలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది పట్టణాలకు పనిని విస్తరించిందన్నారు. 14 రకాల సరుకులు కంట్రోల్ షాప్‌ల ద్వారా ఇస్తున్నారు. కేరళలో నాణ్యమైన విద్య వైద్యం ఉచితంగా అందిస్తున్నదన్నారు. కేరళలో ఏడేళ్లలో రెండు లక్షల 34,567 కుటుంబాలకు భూపట్టాలు పంచిందన్నారు. 3లక్షల కుటుంబాలకు పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చిందన్నారు. భారతదేశంలోని రాజ్యాంగం చెప్పిన సమాఖ్య వ్యవస్థకు తూర్పు పొడుస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం సెక్యులర్ స్టేట్ లౌకిక రాజ్యం కాకుండా మతతత్వ రాజ్యాంగ మార్చాలని కుట్రలు పన్నుతున్నదన్నారు. దీనికి వ్యతిరేకంగా కేరళ ప్రభుత్వం ఢిల్లీలో చేస్తున్న నిరసనకు మద్దతుగా బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా వనపర్తిలో నిరసన చేపట్టామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మదన్, జిల్లా నాయకులు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, జి.రాబర్ట్, ఏ.రమేష్, విజయకుమార్, నాయకులు రవి, డి.కుర్మయ్య, బాలపీరు, కేవీపీఎస్ జిల్లా నాయకులు, డీవైఎఫ్ఐ నాయకులు బాలపీరు, పురుషోత్తం కుమార్, మన్యం, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల హాస్టళ్లను త్వరగా నిర్మాణం చేయండి

- అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

నవ తెలంగాణ-వనపర్తి

వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్‌లను త్వరగా నిర్మాణం చేపట్టాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. బడ్జెట్ సమావేశాల్లో ఇప్పుడు ఉన్న రూ.22 కోట్లకు అదనంగా 10 నుండి 15 కోట్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను సంబంధిత మంత్రి వనపర్తిలో చదివిన ముఖ్యమంత్రిని ఈ



కార్యక్రమం ద్వారా అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నందున గత ప్రభుత్వం మంజూరు చేసిన 22 కోట్ల నిధులు పాలిటెక్నిక్ కళాశాలకై వచ్చినవని, అయితే అందులో 8 కోట్ల 80 లక్షలకు సంబంధించిన హాస్టల్ నిర్మాణానికనీ తెలిసింది. కనుక ఆ నిధులు నూతన ప్రభుత్వం అలాగే ఉంచి ఇంకా అదనంగా విద్యార్థుల తరగతి గదులకు హాస్టల్ పెంపునకు 10 కోట్ల నుండి 15 కోట్ల వరకు అవసరం అవుతుందని అని నూతన ఎమ్మెల్యే ఈ బడ్జెట్ సమావేశాల్లో అవి శాంక్షన్ చేయించి విద్యార్థులకు అలాగే రాష్ట్రంలోనే పేరుగాంచిన పాలిటెక్నిక్ కళాశాలకు మేలు చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక ద్వారా విన్నవించుకుంటుంది. రాష్ట్రంలోనే పేరుగాంచిన రాజభవనం రక్షించాలని అఖిలపక్ష ఐక్యవేదిక రెండు సంవత్సరాలు పోరాటం చేసిందని దాన్ని గౌరవించిన గత ప్రభుత్వం 22 కోట్ల నిధులు మంజూరు చేసిందని, దీని ద్వారా నూతన ప్రభుత్వం కూడా 15కోట్లు మంజూరు చేసి విద్యార్థుల భవిష్యత్తును అలాగే రాజభవనాన్ని కాపాడాలని వనపర్తి ప్రజలు కోరుకుంటున్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కళాకారుడు మిద్దె నగేష్, నాయకులు శివకుమార్, రేవల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



అనువైన ఉత్పత్తి కేంద్రాల కోసం పరిశీలన

- రామన్పాడ్ ప్రాజెక్టును సందర్శించిన
- రాష్ట్ర ఫిషరీస్ డిపార్ట్మెంట్ కమిషనర్ గోపి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

మదనాపురం : చేపలు, రొయ్యలు, పీతల ఉత్పత్తి కేంద్రాలకు అనువైన ప్రదేశం కోసం గురువారం రాష్ట్ర ఫిషరీస్ డిపార్ట్మెంట్ కమిషనర్ గోపి పరిశీలించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అధికారులతో కలిసి రామన్‌పాడ్ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ గోపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు చోట్ల అనువైన ప్రదేశాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే రామన్‌పాడును సందర్శించామన్నారు. అనుకూలంగా ఉండే ప్రదేశాన్ని ఎంపిక చేసి రాష్ట్రంలో ఒకే చోట కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగతుందన్నారు. చేపలు, రొయ్యలు, పీతల పెంపకం తరువాత ఉత్పత్తి కోసం దాదాపు కొన్ని ఎకరాల భూమి అవసరం ఉంటుందన్నారు. అన్ని ప్రదేశాలను పరిశీలించిన తరువాత ప్రత్యేక నివేదికలను తయారు చేసి ఉన్నత అధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఏడి రహెమన్, నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఈ సత్యశీల రెడ్డి, డిఈ విద్యాధర్, ఈఈ జగన్మోహన్, తహసిల్దార్ అబ్రహం లింకన్, కలెక్టర్ సీసీ గౌస్, ఏఈ రణిల్ రెడ్డి, ఏఈఓలు అనిత ఉన్నారు.

బైక్ ను ఢీ కొట్టిన లారీ

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం 7.30 గంటల సమయంలో వివేకానంద చౌరస్తా మార్గం నుండి న్యూ బస్టాండ్ రోడ్ మీదుగా హీరో హోండా హెచ్ఎఫ్ డీలక్స్ టీఎస్ 32 3213 వెళ్తున్న శ్రీను యాదవ్(32) తండ్రి బాలస్వామికి చెందిన ద్విచక్ర వాహనాన్ని 12 టైర్ల లారీ ఏపీ04 టీఎస్ 0612 గల వాహనం వేరు వెళుతున్న మార్గం గుండా వెళుతూ పాలిటెక్నిక్ కళాశాల ముందు లారీ బైక్ ఢీ కొట్టింది దీంతో శ్రీనుకు బలమైన గాయాలు అయ్యాయి వాళ్ళ వదిన నాగరాణి(33), రెండు కాళ్లు ఎరిగాయని టౌన్ ఎస్ఐ తెలిపారు. ఈమె పీపనగండ్ల నుండి వనపర్తికి వచ్చి తిరిగి పీపనగండ్లకు బస్టాండ్‌కు వెళుతున్న సమయంలో ఈ సంఘటన జరిగిందని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఊరుకొండ ఎస్సైగా వీరబాబు..

ఊరుకొండ : మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎస్సై లెనిన్ బదిలీపై ఉప్పునుంతల మండలానికి వెళ్లగా అమ్రాబాద్ మండలంలో ఎస్సైగా విధులు నిర్వహించిన వీరబాబు గురువారం ఊరుకొండ ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పీపీఎల్ 14 ఎడిషన్ క్రికెట్ విజేత మన్యం రైడర్స్

- ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్
- క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ మంత్రి సింగిరెడ్డి
- విజేతలకు బహుమతులు నగదు అందించిన దాతలు

నవతెలంగాణ - పెబ్బేరు



శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు జరిగిన క్రికెట్ పోటీల్లో పిపిఎల్ 14 ఎడిషన్ విజేతగా మన్నెం రైడర్స్ నిలిచింది. గురువారం మన్యం రైడర్స్ వరుణ్ ఆర్ఎస్ లెవెన్ జట్ల మధ్య ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్లో 9 పరుగుల తేడాతో మన్నెం రైడర్స్ విన్నర్గా నిలిచింది. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. టాస్ గెలిచిన మన్నెం రైడర్స్ బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 10 ఓవర్లలో 107 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయింది. 108 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన వరుణ్ ఆర్ఎస్ లెవెన్ జట్టు 98 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి రన్నర్‌గా నిలిచింది. ఇరుజట్ల ఆటగాళ్లు ఫైనల్ పోటీల్లో హోరా హోరీగా పోరాడారు. ఆజాద్, హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా జరిగిన క్రికెట్ పోటీల్లో ఏడు జట్లు పాల్గొన్నాయి. విజేతలకు నగదు షీల్డ్‌ల అందించే కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి వైస్ చైర్మన్ కర్ర స్వామి కౌన్సిలర్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు క్రీడాకారులు పాల్గొని ప్రసంగించారు. విన్నర్ గా నిలిచిన మన్యం రైడర్స్ కు 40 వేల నగదు సీల్డ్ దాత వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి మేనల్లుడు సాయి చరణ్ రెడ్డి, రన్నర్‌గా నిలిచిన వరుణ్ ఆర్ఎస్ లెవెన్ జట్టుకు దాత జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ రూ.25వేలు, మూడో ప్రైజుగా జెకె ఫైటర్స్‌కు దాత శ్రీరంగాపూర్ సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం నాయుడు రూ.15వేలు నగదు అందించారు. దాతల సహకారంతో సీల్డు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసుకోవడం గర్వకారణంగా ఉందని పార్టీలకతీతంగా క్రీడలను ప్రోత్సహించేందుకు మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని అన్నారు.

యువత మంచి మార్గంలో నడవాలి : మాజీ మంత్రి

యువత మంచి మార్గంలో నడవాలని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



అన్నారు. గురువారం పెబ్బేరులో క్రికెట్ పోటీల ఫైనల్ సందర్భంగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా యువత మంచి మార్గాన్ని ఎన్నుకోవాలన్నారు. ప్రజలకు మేలు చేయడమే రాజకీయాల్లో కొలమానంగా తాను భావిస్తానన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రం చేయడంతో పాటు అనేక విద్యాసంస్థలను నెలకొల్పానని, రాష్ట్రస్థాయిలో వనపర్తిని అభివృద్ధి చేశానని, పెబ్బేరు మండల అభివృద్ధికి పెద్దపీట వేశానని అన్నారు. పెబ్బేరులో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడం గర్వంగా ఉంటున్నారు. ఎంత అభివృద్ధి చేసిన కొంతమందిలో విషం ఉండడం వల్ల తను ఓడిపోయానని అన్నారు. ప్రజలకు మేలు చేయడమే తన బాధ్యతగా భావిస్తానన్నారు. రాబోయే రోజుల్లో క్రీడా ప్రాంగణం జాతీయస్థాయిలో గుర్తింపు రావాలని ఆ విధంగా అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ పోటీల ఆర్గనైజేషన్ జట్ల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

16 గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలి



నవతెలంగాణ -ఆత్మకూరు

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయలని గురువారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ జరిగిన ప్రెస్‌మీట్‌లో సీపీఐ(ఎంఎల్)జిల్లా కార్యదర్శి నందిమల్ల ఎంపీటీ సీ సి.హనుమంతు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మోష మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాల నిరసిస్తూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక, రైతు కూలి సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం నెలకు 26వేలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్స్ విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు. సమస్యలపై ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో కార్మికులు కూలీలు, రైతులు, మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి సీ.రాజు, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు రాబర్ట్, ఏఐపీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి.వెంకటయ్య, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు యం.అంజిలి పాల్గొన్నారు.

పీపనగండ్ల : 16న గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కేవీపీఎస్, సీఐటీ యూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తుందన్నారు. ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంలో రాతపూర్వకమైన హామీలు నేటికీ అమలు ఇక పోవడం వీరైతే వ్యతిరే క ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి, రైతు సంఘం జిల్లా నాయకులు, సీఐటీయూ నాయకులు రామన్ గౌడ్, ప్రజాసంఘాల నాయకులు రామకృష్ణ, నవీన్, వెంకటేశ్వర్ గౌడ్, పాల్గొన్నారు.

మదనాపురం : ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం, వ్యకాస జిల్లా నాయకులు వెంకట్రాములు, ప్రసాద్ అన్నారు. గురువారం మదనాపురం మండలం కొన్నూరు తండాలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్, కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని నిర్ణయించామన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న



ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతుందన్నారు. 60ఏళ్లు పైబడిన అందరికీ పింఛన్లు ఇవ్వా లన్నారు. నాలుగు లేబర్ కోడింగ్ రద్దు చేసి విద్యుత్తు సవరణ బిల్లు 2022 ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కొన్నూరు తండాలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్య క్షులుగా లోకేంద్రనాయక్, కార్యదర్శి రామునాయక్, ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి రాజ్య నాయక్, 15 మందితో నూతన కమిటీ ఏర్పడినట్లు వెల్లడించారు.

రైతులకు తక్షణమే వడ్లు అమ్మిన డబ్బులు ఇవ్వాలి

- వనపర్తి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వరాచారి



వనపర్తి : రైతులకు తక్షణమే వడ్లు అమ్మిన రూపాయలను వారి అకౌంట్లో జమ చేయాలని రైతు సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వరాచారి మాట్లాడుతూ రైతులు సుమారు 6 నెలల పాటు కష్టపడి పండించిన వడ్లను కొనుగోలు కేంద్రాలో డిసెంబర్ నెలలో సుమారు 900 మంది రైతులు ఒడ్లు అమ్మిన నేటి వరకు 11 కోట్ల రూపాయలు అధికారుల నిర్లక్ష్యంతో రైతులకు నేటి వరకు అకౌంట్లో డబ్బులు పడలేదు ఎ ప్రభుత్వం వచ్చినా రైతులకు న్యాయం చేస్తామని మాటల వరకే పరిమితం కానీ ఆచరణలో మాత్రం లేకపోవడం రైతులు ఎంతో కష్టపడి శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇప్పటికే చాలామంది రైతులు అప్పులపాలు అయినారు గత ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయినది మిగతా రైతులు బ్యాంకుల్లో డిఫాల్ట్ అయినారు బ్యాంకుల్లో అప్పులు పుట్టక బ్యాంకు వారు అప్పులు ఇవ్వక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర వడ్డీకి తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టి పండిన వడ్లను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఇచ్చి రెండు నెలలు దాటిన నేటి వరకు రైతులకు రూపాయలు రాక ప్రైవేటు వ్యాపారస్తులు వారికి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడే పరిస్థితిలో ఏర్పడినాయి ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం తక్షణమే స్పందించి అతి త్వరలో రైతులకు వచ్చే 11 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో రైతులను పెద్ద ఎత్తున సమకూర్చి ధర్నా కార్యక్రమం చేస్తామని అదేవిధంగా ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ల ముందు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించినది ఇది కూడా తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులకు రుణమాఫీ చేయాలని లేని పక్షంలో ప్రభుత్వం పై రైతులు తిరగబడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించడమైనది. కార్యక్రమంలో రైతులు వెంకట్రాంరెడ్డి, అనిల్, చంద్రయ్య, శేఖర్, పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | ఫిబ్రవరి 09, 2024 | www.navatelangana.com



వరదరాజులుకు పరామర్శ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని అంకిరావుపల్లి గ్రామానికి చెందిన మామిళ్ళ వరదరాజులు కాలుకు గాయమై ఇన్‌ఫెక్షన్ కావడంతో మహబూబ్‌నగర్‌లోని సంరక్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ గురువారం ఆస్పత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న మామిళ్ళ వరదరాజులుని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వైద్యుల పర్యవేక్షణలో వారి సలహా మేరకు చికిత్స పొందాలని సూచించారు. అనంతరం ఆయన అనుభవజ్ఞులైన వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. వంగ రాజశేఖర్ గౌడ్ వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నూతన సీఐకి సన్మానం



నవతెలంగాణ-ఉప్పునుంతల

అచ్చంపేట సీఐ అనుదీప్ ఇటీవల బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌ను గురువారం ఉప్పునుంతల మండల ఎంపీపీ అరుణ నర్సింహారెడ్డి పూలమాల వేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, రమేష్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన జిల్లా వైస్ ప్రెసిడెంట్..



నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కను నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి గురువారం కలిశారు. నాగర్‌కర్నూల్ జిల్లాతో పాటు వెల్దండ మండలంలోని గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. వెనుకబడిన ప్రాంతంగా అభివృద్ధికి దూరంగా ఉన్న నాగర్‌కర్నూల్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని వారు మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

కళాశాల గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి యజమానిపై చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా నోడల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి ప్రైవేట్ కళాశాలలో ప్రాక్టికల్ పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర వేయి రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. స్కాలర్‌షిప్ పేరుతో కాలేజీలో అడ్మిషన్ చేసుకొని తర్వాత విద్యార్థులకు భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి : కాంగ్రెస్



నవతెలంగాణ-వెల్దండ

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం ఎల్లవేళలా ఉంటుంద ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ఉమ్మడి చౌదర్‌పల్లి గ్రామపంచాయతీ ఎంపీటీసీ మోతిలాల్ నాయక్ అన్నారు. గురువారం చౌదర్‌పల్లిలో మండల పరిషత్ ద్వార మంజూరైన రూ.3లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడు తూ పదేండ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గ్రామాల రూపు రేఖలను మార్చే దిశగా కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ సహకారం, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తోడ్పాటుతో గ్రామాభివృద్ధికి పెద్దపీట వేసి ప్రజా సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు బాల్ లక్ష్మయ్య, వెంకటయ్య, గోపాల్ నాయక్, జగన్, శ్రీశైలం, కొండల్, మల్లేష్, పంతు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని కొట్ర జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కేబీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆర్ఎంపీ డాక్టర్ మల్లేష్ పరీక్ష ప్యాడ్స్, పెన్సిల్లు, తదితర వస్తువులను ఇన్చార్జి ఎంఈఓ శంకర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. పాఠశాలలో పదో తరగతి చదు వుతున్న విద్యార్థులు రాబోయే పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాల ని, అదేవిధంగా మంచి ఫలితాలను తీసుకొచ్చి తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, తౌరియా నాయక్, బాలాజీ, అరుణ, గ్రామస్తులు షాంపూరి అల్లాజి, ఉడుతల అలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా జువిశెట్టి కిరణ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు



జిల్లా పౌరసంబంధాల శాఖ నూతన అధికారిగా జువిశెట్టి కిరణ్ కుమార్ గురువారం బాధ్యతలను చేపట్టారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్న కిరణ్ కుమార్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల అధికారిగా నియమిస్తూ రాష్ట్ర పౌర సంబంధాల శాఖ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గురువారం జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఇన్చార్జి డీపీఆర్ఓ సీతారాం నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఇప్పటివరకు జిల్లా ఇంచార్జ్ పౌర సంబంధాల అధికారిగా పనిచేసిన పి.సీతారాం బాధ్యతలను అప్పగించి జిల్లా అదనపు బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారు. కార్యాలయ సిబ్బంది, డీపీఆర్ఓ సీతారాంను శాలువా పూల మొక్కలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏపీఆర్ఓ టి.యాదగిరి, కార్యాలయ సిబ్బంది లక్ష్మణ్, వెంకటయ్య, పాష, అను, తరుణ్, శ్రీనివాసులు, ఎల్లయ్య, చేన్నమ్మ పాల్గొన్నారు.

అక్రమ ఇటుక బట్టీలు..

- కన్నెత్తి చూడని అధికారులు
- పర్మిషన్ నిల్ ఆదాయం ఫుల్
- నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల తయారీ



నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామ పరిధిలో వ్యవసాయ పొలాలలో ఇటుక బట్టీలు పుట్టగొడుగులా దర్శనమిస్తున్నాయి. ఇటుక బట్టి నిర్వహణకు ముందుగా గ్రామపంచాయతీ పర్మిషన్ తో పాటు, రెవెన్యూ, విద్యుత్ శాఖ, మైనింగ్, ఫారెస్ట్, పొల్యూషన్ కంట్రోల్ నుంచి పర్మిషన్ తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్న ఇవేమీ పాటించకుండా ఇటుక వ్యాపారస్తులు ఉన్న వాటిని తుంగలో తొక్కుతూ ఇష్టారాజంగా ఇటుక బట్టీలు సాగుతున్నాయి అక్రమంగా మట్టి, కలప వాడుతూ పంచాయతీ ఆదాయానికి గండి పెడుతున్నారు అన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్న కాలంలో ఇండ్ల నిర్మాణం ఇతర అతర నిర్మాణాలకు వినియోగించే ఇటుక సరఫరా చేస్తూ సొమ్మును కాజేస్తున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు..

ఇటుక బట్టీల నిర్వహణకు సంబంధించిన వివిధ శాఖల అధికారుల నుండి పర్మిషన్ పొంది ఉండాలి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు ఉంటాయి పూర్తిగా విచారణ చేసి పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

- తబితారాణి, మండల తహసిల్దార్

కేరళ ప్రభుత్వంపై మోడీ గవర్నర్ నిరంకుశ వైఖరి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు

నవ తెలంగాణ- కందనూలు

కేరళ వామపక్ష సీపీఐ(ఎం) ప్రభుత్వంపై కేంద్రం యొక్క నిరంకుశ వైఖరికి నిరసనగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ కేరళ వామపక్ష ప్రభుత్వంపై నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్వేషపూరితంగా వ్యవహరిస్తూ కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తుంద ని, దీని మూలంగా కేరళ ప్రభుత్వంపై బీజేపీ పట్టు సాధించాలనే కుట్రపూరితమైన వ్యవహారంతో సీపీఐ(ఎం) ప్రభుత్వాన్ని అబాసపాలు చేయడానికి కేరళ గవర్నర్ ఆరిఫ్ అహ్మద్ ఖాన్ ద్వారా అనేక రకాల ప్రయత్నాలు చేస్తుందన్నారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల బిల్లులు అసెంబ్లీలో ప్రవేశ పెట్టినప్పుడు వాటిని ఆమోదం తెలపకుండా ప్రభుత్వంపై కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తున్నారన్నారు. దీని



మూలంగా అభివృద్ధి కుంటుపడి ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది రాష్ట్రాలకు అధిక నిధులు ఇచ్చి వాటికి ప్రాధాన్యత ఇస్తూ దక్షిణాది రాష్ట్రాలను విస్మరించడం మోడీ యొక్క ఏకపక్ష పరిపాలనకు నిదర్శనమన్నారు. దక్షిణాది రాష్ట్రాలు మోడీకి అనుకూలంగా లేవని వాటిని విస్మరించడం మోడీ యొక్క నిజ స్వరూపం బయటపడిందన్నారు. ఈ వివక్షత వల్ల కేరళ ప్రభుత్వానికి రావలసిన నిధులు గాని అనేక రకాల సౌకర్యాలు గాని కంపెనీలు గానీ రాకుండా మోడీ గవర్నర్ ద్వారా బిల్లులు ఆమోదం తెలపకుండా వాటిని నిలుపుదల చేస్తున్నారన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే గవర్నర్ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. గవర్నర్ తీరుకు నిరసనగా కేరళ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో విద్యార్థి సంఘాలు ఆందోళనకు పిలుపునిస్తే వాటిని జీర్ణించుకోలేని గవర్నర్ విద్యార్థి సంఘాల నాయకులపై కేసులు నమోదు చేయాలని రోడ్డు పై బైఠాయించడం గవర్నర్ యొక్క మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కేరళ ప్రభుత్వంపై మోడీ గవర్నర్ అవలంబిస్తున్న కక్షపూరిత ధోరణి మార్చుకోకపోతే రాబోయే ఎన్నికలలో కేరళ రాష్ట్ర ప్రజలు మోడీ హటావో అని తీర్పునిస్తారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, సత్యనారాయణ, శివ, సురేష్, సుధాకర్, రాజు, ఆంజనేయులు, వీరేంద్ర పాల్గొన్నారు.

హక్కులకు భంగం కలిగేలా కేంద్ర ప్రభుత్వ విధానాలు : సీఐటీయూ



నవతెలంగాణ-కొల్లాపూర్

కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కవితకు మున్సిపల్ కార్మికులతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికుల బతుకులు అగమ్యగోచరంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, గెలిచిన సంవత్సరాల్లో 20కోట్ల ఉద్యోగాలు ఎక్కడున్నాయని ఆయన ప్రశ్నించారు. రూ.14లక్షల అకౌంట్‌లో వేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వెంకటరమణ, ప్రసాద్, రాము, రమణ, కార్మికులు చిరంజీవి, రామస్వామి, బాలస్వామి, లక్ష్మి, మున్నయ్య, చంద్రకళ, కురుమయ్య, పాల్గొన్నారు.

బల్మూరు : ఐసీడీఎస్ పరిరక్షణ గ్రాటిటి కనీస వేతనం, ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫిబ్రవరి 16 సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడీలతో కలిసి బల్మూరు ప్రాజెక్ట్ సూపర్వైజర్ అమృత, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మూడవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐసీడీఎస్‌కు నిధులు తగ్గించి ఐసీడీఎస్ ప్రైవేట్ సంస్థలకు అప్పగిప్పేందుకు సిద్ధం చేసిందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు జయప్రద, సుగుణ, పార్వతమ్మ సునీత, తదితరులు పాల్గొన్నారు.



ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంల జీతాలు చెల్లించాలి : ఏఐటీయూ

నవతెలంగాణ- కందనూలు

గత ఆరు నెలల నుండి ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేయుచున్న ఏఎన్ఎంలకు జీతాలు చెల్లించకుండా కాంట్రాక్టర్లు అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని వారికి వెంటనే జీతాలు చెల్లించనిచో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలనరసింహ తెలిపారు. గురువారం పట్టణంలోని లక్ష్మణాచారి భవన్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి మారెడీ శివశంకర్ అధ్యక్షతన జిల్లా ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆయామంలో ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలకు జీతాలు చెల్లించకుండా గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని వహించిందన్నారు. దానిని కాంట్రాక్టర్లు ఆసరాగా తీసుకొని ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అన్యాయం చేస్తున్న ఏజెన్సీలను తొలగించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. జిల్లాల్లో ఉన్న ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంల సమస్యల



పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలు పద్మ ,శ్రీలత, వరలక్ష్మి, రేణుక దేవి, యశోద, పాల్గొన్నారు,

జిల్దార్ తిప్ప చెరువుకు సాగునీరు అందించాలి : సీపీఐ(ఎం)

- పెద్దవాగు పై బ్రిడ్జిని తక్షణమే నిర్మించాలి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

జిల్దార్ తిప్ప చెరువుకు సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. కొల్లాపూర్ మండల పరిధిలోని ముక్కిడి గుండం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా జిల్లాకు సాగునీరు అందిస్తామని అనేక



మాటలు చెప్తావున్నారు తప్ప ఆచరణలో సాధ్యం కావట్లేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే పాలక పార్టీలకు గుర్తొస్తుంది తప్ప తర్వాత గుర్తుకు రావట్లేదని విమర్శించారు. జిల్దార్ చెరువు కింద వేల ఎకరాల భూమి పేదలు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. చెరువులో నీళ్ల లేక వందల ఎకరాల పంటలు ఎండిపోయాయన్నారు. గత పదేళ్ల నుంచి శంకుస్థాపనలు చేసి వదిలేస్తున్నారు తప్ప ప్రారంభించడానికి పాలకులకు చేత కావట్లేదని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజలను మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కినాక ముక్కుడిగుండం గ్రామాని పట్టించుకోవట్లేదన్నారు. అదేవిధంగా బ్రిడ్జిని గత అనేక పర్యాలుగా శంకుస్థాపనలు చేసి వదిలేస్తున్నారు తప్ప బ్రిడ్జి వేయట్లేదని వారన్నారు. అలాగే ఎన్నికల ముందు ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన వాగ్దానాన్ని ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కావున తక్షణమే రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుబంధును పూర్తిస్థాయిలో రైతుల ఖాతాలో జమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ, పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి దశరథం, శాఖ కార్యదర్శి బి.బాలాపీర్, నాయకులు అశోక్, కాశీం పాల్గొన్నారు.

రక్తదానం మానవత్వానికి ప్రతీక : మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ

నవతెలంగాణ-కందనూలు

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి రక్తదానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి ప్రతీక అని మోటివేషనల్ స్పీకర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు బ్రదర్ షఫీ అన్నారు. 'హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్' (ఆరోగ్యకరమైన జీవితం నా జన్మ హక్కు) సంస్థ జిల్లా ప్రతినిధి, ఎనజిక్, కెంగేన్ వాటర్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్ మొహమ్మద్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని శాలీఖాన్ వీధిలో సీపీఐ కార్యాలయం వద్ద తలస్సేమియా బాధితుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరానికి సంస్థ వ్యవస్థాపకుడు ప్రకాష్ శాస్త్రితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిత్యం రక్తం అవసరమయ్యే తలస్సేమియా బాధితుల కోసం రక్తదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. పుట్టుకతోనే ఈ వ్యాధి బారిన పడే వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా



రెండు సార్లు రక్తం మార్పిడి చేయాల్సి వస్తుందన్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన శిబిరంలో రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని అభినందించారు. హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ సంస్థ వ్యవస్థాపకుడు ప్రకాష్ శాస్త్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితులపై తమ సంస్థ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, అవగాహన నిర్వహిస్తున్నామన్నారు. తలస్సేమియా మధితుల కోసం జిల్లా కేంద్రంలో రక్తాదన శిబిరం ఏర్పాటు చేసిన సంస్థ జిల్లా ప్రతినిధి ఫక్రుద్దీన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు ప్రముఖ వైద్యులు నవీన్ కుమార్, చక్రధర్ రెడ్డిలు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తైలి శ్రీనివాసులు, సీపీఐ జిల్లా నాయకుడు ఆనంద్ జి, బీఆర్ఎస్ నాయకుడు కరణ్‌లాల్, అరబ్బీ పాఠశాల కార్యదర్శి సయ్యద్ రఫియొద్దీన్, సభ్యుడు యూసుఫ్, హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అలి అహ్మద్, పాషా, అబుల్ ఖాసీం, మొహమ్మద్, వీణ, మొహమ్మద్ దర్వేష్, జాఫర్, రియాజ్, ఎం.డీ.రఫీ, మొహమ్మద్ ఆరిఫ్, అష్రఫ్, నిరంజన్, అన్వర్ అత్తారి, రమేష్ ఉన్నారు.



అభయుడి ఆలయ అభివృద్ధికి లక్షా విరాళం..

నవతెలంగాణ - ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ బెక్కెరి సునిత రాజశేఖర రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభయుడి ఆలయ అభివృద్ధి కోసం లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు, ఆలయ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి పాదాన "అందెల సవ్వడి"

కందనూలు : సహజకవి డా.అందెశ్రీ ఆహ్వానం మేరకు హైదరాబాద్‌లోని వారి నివాసంలో అ.ర.సం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సాయిశంకరాచారి కలిశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి తెలంగాణ తల్లికి గీతం లేకుండా ఉండటం గత పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం "జయ జయహే తెలంగాణ" గీతాన్ని అధికారికంగా ప్రకటించటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాచార్యుడు డా.అందెశ్రీకి కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలిపారు.



శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం

• కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమ నర్సయ



కోస్గి : శాంతి భద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా పనిచేస్తామని కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమ నరసయ్య అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో పదవీ బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఇంతకుముందు నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి బదిలీపై కోస్గికి రావడం జరిగిందని పేర్కొన్నారు. కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న జనార్ధన్ ఐ జీపీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారని తెలిపారు. అనంతరం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.

పేట సీఐగా ఎం. భగవంతురెడ్డి

నారాయణపేటటౌన్ : నారాయణపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎం. భగవంతు రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్ బి సిఐ గా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట సీఐ గా వచ్చారు. ఇంతకుముందు నారాయణపేట సీఐ గా ఉన్న రవి బాబు ఐ జి పి ఆఫీసుకు బదిలీ అయ్యారు. నారాయణపేట నూతన సీఐ గా ఎమ్. భగవంతు రెడ్డి గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఎస్పీ యోగేష్ గౌతమ్ ను మర్యాద ఫోటో కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి సర్కిల్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు లేకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని సూచించారు. నారాయణపేట సీఐ భగవంతు రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలోని ప్రజలు సహకరించాలని సీఐ కోరారు.

ఆశించిన స్థాయిలో .. ముందుకు సాగని ఉపాధి పనులు ..!

• ఏండ్ల తరబడి ఖాళీగా ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు
• పనులు కల్పించాలని ప్రజల వేడుకోలు





ఊట్కూర్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామం నుంచి పెద్దమొత్తంలో కూలీలు పనులకు రావాలని ఈజీఎస్ అధికారులు పేర్కొం టున్నారు. కానీ మండలంలోని గ్రామాలలో అనుకున్న స్థాయిలో కూలీలు పనులకు హాజరు కావడం లేదని తెలుస్తోంది . మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా వీటిలో సగానికి సగం ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని మండల ప్రజలు పేర్కొం టున్నారు. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల స్థానాల్లో సంవత్సరాల తరబడి ఫీల్డ్ అసిస్టెంట్ ల నియామకాలు జరగక పోవడంతో అధికారులు ఉపాధి పనిలో పనిచేసే సీనియర్ మేట్లను గుర్తించి వారి ద్వారా పనులు చేయించే పరిస్థితి ఫీల్ అసిస్టెంట్ లేని గ్రామాల్లో నెలకొన్నది. మండలంలో పాత, నూతన గ్రామపంచాయతీ కలిపితే మొత్తం 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటికి గాను 23 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పని చేయాల్సి ఉండగా దాదాపు మండలంలో 13 గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తుంది. ఆయా గ్రామాలలో సీనియర్ మెట్ల ద్వారా ఉపాధి పనులు చేపడుతున్నారు. కూలీలకు పనులు చేయించే వాటిలో మేటీలకు ఒక్కొక్కసారి ఇబ్బందికరంగా మారుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు ఖాళీగా ఉన్న గ్రామాలు

మండలంలో కొత్తవి, పాతవి కలుపుకుంటే 23 గ్రామ పంచాయతీలు ఉండగా ఊట్కూర్ , వల్లంపల్లి , పగిడిమారి ,ఓ బ్లా పూ ర్ , సమస్తాపూర్ , నాగిరెడ్డిపల్లి, చిన్న పొర్ల, పులిమామిడి , కొత్తపల్లి , లక్ష్మీ పల్లి , తిమ్మారెడ్డిపల్లి తండా , ఎర్గట్ పల్లి , పెద్ద జట్రం గ్రామాలలో సంవత్సరాల తరబడి ఫీల్డ్ అసిస్టెంట్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

యథావిధిగా పాతవారిని కొనసాగించాలి

ఖాళీ ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులలో గతంలో పనిచేసిన వారికి యధావిధిగా నియమించాలి. కొత్త గ్రామపంచాయతీలో నూతన ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలి. ఫీల్డ్ ఆసిస్టెంట్లకు పనిదినాలతో సంబంధం లేకుండా కొనసాగించాలి.

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి

ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే నియామకం



ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే నియమికం జరుగుతుంది. ప్రభు త్వం నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలనిఎలాంటి ఆదేశాలు రాలేదు.

- రమేష్ కుమార్, ఎంపీడీవో

గ్రామపంచాయితీ సిబ్బందిని.. ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి : సీఐటీయూ



నారాయణపేట టౌన్ : గ్రామ పంచాయితీ సిబ్బంది ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. గురువారం నారాయణపేట మండలంలోని బోయిన్ పల్లి గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు.మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. పనిచేసే కార్మికులందరినీ కార్మిక చట్టం కిందికి తీసుకొని రావాలని , వారికి కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యువిటీ అమలు చేయాలన్నారు. ఇవ్వన్ని నేరవేర్చాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగాసమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మె 11 జాతీయ కార్మిక సంఘాలు, 56 రైతు సంఘాల వేదిక సం యుక్త కిసాన్ మోర్చా అధ్వర్యంలో జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయితీ సిబ్బంది గురునాథ్,గోవింద్, ఆశప్ప పాల్గొన్నారు.

విధిగా హెల్మెంట్ ధరించాలి : సీఐ



నారాయణపేటటౌన్ : ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెంట్ ధరించాలని సీఐ భగవంతురెడ్డి సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు..జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా పెండింగ్ చలాన్స్ ఉన్న వాహన చోదకులకు పెండింగ్ చలాన్స్ మరియు ట్రాఫిక్ నిబంధనల పై నారాయణపేట సింగారం చౌరస్తాలో వాహన దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పెండింగ్ చలాన్లపై ప్రభుత్వం ఫిబ్రవరి 15 వరకు డిస్కౌంట్ ఆఫర్ ప్రకటించి నందున వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెంట్ ధరించాలన్నారు. డ్రైవర్లు రోడ్డు మీద తమ వాహనాలను వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. వాహనాన్ని నడిపే డ్రైవర్లు జాగ్రత్తగా నడిపి తమ గమ్యాలకు సురక్షితంగా చేరాలని, మీరు కూడా మీ కుటుంబాన్ని కలుసుకొని సంతోషంగా ఉంటారని అన్నారు. డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో నిర్లక్ష్యం వహించరాదని రాష్ డ్రైవింగ్ చేయరాదని,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని , డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చట్టరీత్యా శిక్షలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం రహదారిపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు.వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం,అతివేగం తగదని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలన్నారు. బైక్ లపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెం ట్, అదే కారు నడిపే సమయంలో సీటు బెల్ట్ తప్పక ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు సిబంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాలో హోంగార్డు సాయినాథ్ గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి జిల్లా పరిధిలో పని చేస్తున్న హోంగార్డులందరూ కలిసి రూ. 1,00,900 (ఒక లక్ష తొమ్మిది వందల) రూపాయలు సేకరించి గురువారం కీర్తిశేషులు హోంగార్డు సాయినాథ్ భార్య కవిత, ఇద్దరు పిల్లలు దీపిక, నానిలకు అదనపు ఎస్పి నాగేంద్రుడు చేతుల మీదుగా జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నగదును అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతూ తోటి మిత్రుడు మరణించిన ఆయన కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచిన హోంగార్డులను అదనపు ఎస్పీ అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్ బాబు, రవి, పీసీ హోం గార్డు మిత్రులు లయక్, శ్రీనివాసులు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టీఎస్‌పీఎల్ క్రికెట్ టోర్నీ

అయిజ : టీఎస్ పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా అయిజ మున్సిపల్ కమిషనర్ , మేనేజర్ , ఐరన్ అండ్ హార్డ్వేర్ అసోసియేషన్‌ను, టౌన్ ప్రెసిడెంట్ అడ్వకేట్ మధులని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి సన్మానించారు. భావి భారత ప్రధాని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడు న్యాయయాత్ర సందర్భంగా తిక్క వీరేశ్వర స్వామి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతున్న సందర్భంలో గురువారం పట్టణానికి చెందిన ఐరన్ అండ్ హార్డ్వేర్ అసోసియేషన్, ఐజమున్సిపాలిటీ కమిషనర్, మేనేజర్, ఐజ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సీ. మధు కుమార్‌ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి మెమెంటోని బహుకరించారు.కార్యక్రమంలో ఐరన్ అండ్ హార్డ్వేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగరాజయ్య , అధ్యక్షులు ఏసీసీ రవి రెడ్డి, కార్యవర్గ సభ్యు లు శేఖర్, రాము, అయ్య పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి.మధు కుమార్ , అయిజ మున్సిపాలిటీ కమిషనర్ నిత్యానంద, మేనేజర్ రాకేష్ పాల్గొన్నారు.



16న సమ్మెను జయప్రదం చేయండి

• సీఐటీయూజిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



మల్దకల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా, రైతు, వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఆశా వర్కర్ల తో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ మాట్లా డుతూ కేంద్రప్రభుత్వం పెట్టుబడుదారులకు భూస్వాములకు దేశ సంప దను దోచి పెడుతుందని , బీజేపీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతంగం కార్మిక వర్గ సమస్యల పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తుందని అన్నారు. రైతులకు వ్యవసాయాన్ని పండగ చేస్తామని చెప్పి వ్యవసాయ రంగం మొత్తం సంక్షోభంలో కోరుకుపోయేటట్టు చేశారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా పోతుందని, మరోపక్క దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను అప్పణంగా పెట్టుబడుదారులు, దోపిడీదారులకు కట్టబెడుతున్నారని వాపో యారు.పౌర హక్కులకు భంగం వాటిల్లుతోందని, మహిళల పై దాడులు , హత్యలు, అత్యాచారాలు నానాటికి పెరిగిపోతున్నాయని అన్నారు. నిత్యావ సర వస్తువుల ధరలు , పెట్రోల్, డీజిల్ , వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజ లపై భారాలు మోపుతుందని అన్నారు. స్వయం ప్రతిపత్తి సంస్థలను రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తు న్నారని, వీటి పరిరక్షణతో పాటు అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు భారత రాజ్యాంగ లౌకిక పరిరక్షణకు జరుగుతున్న ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను మల్దకల్ మండలంలోని ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి గంగన్న, కమిటీ సభ్యులు మహేందర్ , రాజు , సామేలు , మోష, ప్రభుదాసు , భాస్కర్, సరస్వతీ, కాంతమ్మ , నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి పనులు కల్పించాలి : ఏపీఓ



ఉండవల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించాలని ఏపీవో విజయ శంకర్ అన్నారు. గురువారం మండలంలోని బైరాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ పరిధిల 50 మంది కూలీలు తగ్గకుండా ఉపాధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు.. వర్ష బావ పరిస్థితుల ప్రభావం వల్ల మార్చి 31 లోపు బడ్జెట్లో ఇంకా 40,000 పని దినా లు పూర్తిచే లక్ష్యంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పనులు గుర్తిస్తూ వాటికి సంబంధించిన పని అంచనాలు రూపొందిస్తూ వాటి పరిపాలన అనుమతులను పొందుతూ ఆయా గ్రామాల్లో పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మస్టర్ల జారీ ప్రక్రియ కొనసాగుతుందని, జాబ్ కార్డు లేనివారు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు , కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం



ధరూర్ : మండలంలోని అల్వాలపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ వీరన్న గౌడ్ పదవీ ముగియడంతో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే సర్పంచ్ వీరన్న గౌడ్ దంపతులకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. అలాగే గ్రామ పంచాయతీ సెక్రటరీ, వార్డ్ మెంబర్లకు అంగన్వాడీ, పారిశుద్ధ్య కార్మికులు, ఆశ వర్కర్లు ఎమ్మెల్యే సర్పంచ్ శాలువా కప్పి పూలదండ వేసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ ఈ ఐదేళ్లలో గ్రామంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చరిత్రలోనే నిలిచిపోయే విధంగా ఉన్నాయన్నారు. గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సాధ్యం కానీ అభివృద్ధి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాధ్యమైందని చెప్పారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములైన అధికారులకు, గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.భవిష్యత్‌లో కూడా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. సర్పంచ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యే సహాయ,సహకారాలతో గ్రా మాన్ని అన్ని విధాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడం సాధ్యమైందన్నారు.గ్రామ అభివృద్ధికి సహకరించిన అధికారులు, గ్రామ ప్రజలు , నాయ కులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఇదే విధంగానే భవిష్యత్‌లో గ్రామాభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు ఎప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జెడ్పీటీసీలు పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, గట్టు మండలం మాజీ సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ గౌడ్, వెంకటన్న గౌడ్, వెంకటేశ్వర శెట్టి, శ్రీకాంత్ గౌడ్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ పారితోషకాలు చెల్లించాలని ధర్నా

నారాయణపేటటౌన్ : ఆశా కార్యకర్తల రెండు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అరకొర పారితోషికాన్ని కూడా నెలలాకొద్ది పెండింగ్లో పెట్టడం వల్ల ఆశా కార్యకర్తలు అప్పుల పాలవు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని ఆశా కార్యకర్తలందరూ యూనిఫాంలో ఉదయం 10:30 గంటల వరకు మున్సిపల్ పార్కు దగ్గరికి చేరుకోవాలని కోరారు.

పెండింగ్ చలాన్స్‌పై స్పెషల్ డ్రైవ్



కోస్గి : వాహనదారులకు విధించిన చలాన్లను సకాలంలో చెల్లించని వాహనదారులకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గురువారం అవగాహనను కార్యక్రమాన్ని ఎస్ శ్రీనివాసులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. పట్టణంలోని శివాజీ చౌరస్తాలో వాహనదారులతో ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వాహనాలకు ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీ వరకు నిర్వహించిన డిస్కౌంట్ ఆఫర్సను ఉపయోగించుకోవాలన్నారు. తక్కువ అమౌంట్ తో పెండింగ్ చలాన్స్ చెల్లించాలని వాహనదారులకు సూచించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెంట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు.

మున్సిపల్ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



గట్టు : మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ జన్మదినం సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని చైర్మన్ స్వగృహంలో గట్టు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంత్ నాయుడు గురువారం ఆయనకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్టింగ్ చేయించిజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ జమ్మన్న, అయ్యప్ప, డిజిటల్ రాము , సిద్దు , పెయింటర్ రాము , చిన్న నరసింహులు , కామేష్, కమ్మరి రాములు , గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గట్టు : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని మల్లంపల్లి గ్రామ శివారులోని వాగులో చాగదోన గ్రామానికి చెందిన గుండ్ల నర్సింహులు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సమాచారం అందుకున్న గట్టు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ దివాకర్ , నాగరాజు పెట్రోలింగ్ చేస్తుండగా పట్టుకున్నారు.ఈ విషయమై విచారించగా సరైన పత్రాలు చూయించకపోవడంతో గట్టు పోలీస్ స్టేషన్ కు తరలించారు. డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై. రామకృష్ణ తెలిపారు.

